కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

- ధాన్యం విక్రయానికి దళారులను ఆశ్రయించొద్దు
- కొద్దిగా ఆలస్యమైనా ధాన్యం అంతా కొంటాం
- కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ప్రజాప్రతినిధులు

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని పలువురు ప్రజాప్రతినిధులు రైతులకు సూచించారు. దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని వెల్లడించారు. బుధవారం జిల్లాలో పలుచోట్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.


అచ్చంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ నర్సింహారెడ్డి


వెల్గనూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ రమేష్‌గౌడ్

నిజాంసాగర్: రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని అచ్చంపేట సొసైటీ చైర్మన్ కయ్యం నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మాగి, గోర్గల్, బంజపల్లి, అచ్చంపేట, వెల్గనూర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు కమ్మరికత్త అంజయ్య, అనుసూయ, రమేష్‌గౌడ్ నాయకులు దుర్గారెడ్డి, మోహన్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, రమేష్, సొసైటీ సీఈవో సంగమేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

రామారెడ్డి: కొన్ని కారణాల వల్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కొంత ఆలస్యమైనా ఎవరూ దళారులను ఆశ్రయించి మోసపోవద్దని వడ్లూర్ ఎల్లారెడ్డి సింగిల్ విండో చైర్మన్ మర్రి సదాశివరెడ్డి కోరారు. మండలంలోని పలు గ్రామాలలో ఆయన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రామారెడ్డి సర్పంచ్ సంజీవ్, సొసైటీ వైస్ చైర్మన్ పశుపతి, ఉప సర్పంచ్ ప్రసాద్, డైరెక్టర్ లక్ష్మా గౌడ్, పడిగెల శ్రీనివాస్ రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని రైతు బంధు జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి రైతులకు సూచించారు. తాడ్కోల్ గ్రామంలో బుడిమి సొసైటీ చైర్మన్ గంగుల గంగారాం, వైస్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ రాజమణి, ఎంపీటీసీ ఇందిరలతో కలిసి ఆయన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దేశాయిపేట్‌లో సర్పంచ్ శ్రావణ్‌కుమార్, సొసైటీ వైస్ చైర్మన్ అంబర్‌సింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రాంరెడ్డి, భూనేకర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రైతన్నపై హమాలీ భారం

సదాశివనగర్: ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే అక్కడ ఎన్నో ఆంక్షలతో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నారు. హమాలీ చార్జి పేరిట ఒక్కో బస్తాకు రూ. 20 వరకు రైతుల నుంచి డబ్బులు వసూలు చేసున్నారు. గతంలో హమాలి చార్జీను ప్రభుత్వమే భరించేది. 2017 రబీ సీజన్ నుంచి రైతుల నుంచి వసూలు చేస్తున్నారు. దీంతో రైతులపై అదనపు భారం పడుతోంది. పంట పెట్టుబడి కోసం ఎకరాకు రూ. 30 వేలు ఖర్చు అవుతున్నా దిగుబడి అంతంతమాత్రంగా ఉందని రైతులు వాపోతున్నారు. గ్రేడ్-ఏ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2,060 మద్దతు ధర నిర్ణయించారు. ఇందులో క్వింటాల్‌కు రూ. 50 హమాలీలకు రైతులు చెల్లిస్తున్నారు. హమాలీ చార్జీలను రైతులే చెల్లించాలని సదాశివనగర్ విండో సీఈవో విఘ్నేష్ గౌడ్ తెలిపారు.


రామారెడ్డిలో..


దేశాయిపేట్‌లో..


తాడ్కోల్‌లో..

బిల్లులు రాక అప్పులపాలయ్యాం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

సదాశివనగర్: గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి బిల్లులు రాకపోవడంతో అప్పులపాలయ్యామని పలువురు సభ్యులు ఎమ్మెల్యే జాజాల సురేందర్ దృష్టికి తీసుకొచ్చారు. బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గైని అనసూయ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రెగ్యులర్ పశు వైద్యాధికారులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ్యులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పశువైద్యశాల తలుపులు ఎప్పుడు తీస్తారో, ఎప్పుడు మూస్తారో తెలియని పరిస్థితి ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు అందుబాటులో ఉండడం లేదని సభ్యులు ప్రశ్నించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నర్సింలు, సీడీసీ చైర్మన్ సాయిరెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు భూంరెడ్డి, ఎంపీడీవో లక్ష్మి, తహసీల్దార్ ధన్వాల్ పాల్గొన్నారు.

షబ్బీర్ అలీ చేసిన అభివృద్ధి కేసీఆర్‌కు తెలుసు


మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు

భిక్కనూరు: కామారెడ్డి నియోజకవర్గంలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ చేసిన అభివృద్ధి గురించి సీఎం కేసీఆర్‌ను ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అడిగితే తెలుస్తుందని కాంగ్రెస్ నేతలు సూచించారు. బుధవారం భిక్కనూరులో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీంరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి లింబాద్రి మాట్లాడుతూ షబ్బీర్ అలీ గోదావరి జలాలను కామారెడ్డికి తీసుకవచ్చి నీటి ఎద్దడి లేకుండా చేశారని సీఎం కేసీఆర్ అసెంబ్లీలోనే మెచ్చుకున్నారని గుర్తు చేశారు. నియోజకవర్గం అభివృద్ధిపై గంప గోవర్ధన్ ఎన్నిసార్లు మాట్లాడారో చెప్పాలన్నారు. ఆయన స్వగ్రామమైన బస్వాపూర్‌లో ఇప్పటి వరకు డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ చేయలేదని ఆరోపించారు. సమావేశంలో కిసాన్ విభాగం జిల్లా ఉపాధ్యాక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్‌రెడ్డి, అంజయ్య, కల్లూరి సిద్దరాములు, రవి, కర్నాల శ్రీనివాస్, కోటని స్వామి, ద్యాగల కిరణ్ పాల్గొన్నారు.

ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలి


ఫుడ్ కమిషన్ చైర్మన్ తిర్మల్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న జూనియర్ కార్యదర్శులు


మద్నూర్‌లో..

దోమకొండ: ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బుధవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ కొమ్ముల తిర్మల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ అధికారులు అంజిబాబు, రాహుల్‌గౌడ్, రాజశేఖర్, అంజయ్య, రమేష్ పాల్గొన్నారు.

మద్నూర్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సురేష్‌కు కార్యదర్శులు వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వం స్పందించకపోతే 28 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని వారు పేర్కొన్నారు. ప్రమోద్, ప్రేమ్‌సింగ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

పోడు రైతులను ఆదుకోవాలి



నిజాంసాగర్: పోడు భూములకు ఈనెల ఆఖరులో పట్టాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సురేశ్ గొండ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గడువులోగా పోడు పట్టాలు ఇవ్వకుంటే ఆందోళన చేస్తామని పేర్కొన్నారు. బుధవారం జుక్కల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి నెలాఖరులో పోడు భూములకు పట్టాలు ఇస్తామని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ హామీ ఇచ్చినా ఇప్పటికీ హామీ నెరవేరలేదన్నారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ గణేశ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మోతిరాం, అడేప్ప, లక్ష్మిబాయి తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో అంగవైకల్యం దూరం



ఎల్లారెడ్డి: ఫిజియోథెరపీ ద్వారా అంగవైకల్యం దూరమవుతుందని డాక్టర్ అరుణ్ అన్నారు. బుధవారం స్థానిక భవిత కార్యాలయంలో దివ్యాంగులైన చిన్నారులకు వైద్య పరీక్షలను నిర్వహించారు.కార్యక్రమంలో భవిత సిబ్బంది శివకుమార్,వెంకటేశం తదితరులు ఉన్నారు.

భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాల నివారణ



మద్నూర్: రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం లేదని బాన్సువాడ డీఎస్పీ జగన్నాథ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మేనూర్ జాతీయ రహదారి 161 క్రాసింగ్ వద్ద ఇటీవల ఎక్కువ ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే. డీఎస్పీ బుధవారం ప్రమాదాలు జరిగే స్థలాలను పరిశీలించారు. గుర్తించిన లోపాలను జాతీయ రహదారి ఆథారిటీ సిబ్బందికి నివేదిక రూపంలో అందజేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్‌కుమార్, బిచ్కుంద సీఐ కృష్ణ, మద్నూర్ ఎస్సై కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సబ్సిడీపై పెరటి కోళ్ల పంపిణీ



తాడ్వాయి: మండల కేంద్రంలోని పశువైద్యశాల ఆవరణలో బుధవారం పలువురికి సబ్సిడీపై పెరటి కోళ్లను సర్పంచ్ సంజీవులు, పశు వైద్యాధికారి రాంచంద్రం పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి 45 కోడి పిల్లల చొప్పున పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నర్సిములు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

పన్ను చెల్లించకపోతే ఆస్తుల జప్తు



కామారెడ్డి టౌన్: సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి అన్నారు. బుధవారం తమ ఇంటి పన్ను రూ. 25 వేలు మున్సిపల్ ఆర్‌వో రవిగోపాల్‌రెడ్డికి చెల్లించారు. ఈ నెల 30లోగా ఆస్తి పన్ను చెల్లిస్తే 5 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు వెల్లడించారు. మొండి బకాయిదారుల ఆస్తులను జప్తు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ జానయ్య, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

ధరల పెరుగుదలపై ర్యాలీ



బాన్సువాడ : ధరల పెరుగుదలను నిరసిస్తూ 25న బాన్సువాడలో నిర్వహించే సీపీఐ ర్యాలీ, సభకు సంబంధించిన పోస్టర్లను సీపీఐ నియోజకవర్గం ఇన్‌చార్జి దుబాస్ రాములు బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ కో హటావో దేశ్కో బచావో నినాదంతో ఇంటింటికీ వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విఠల్‌గౌడ్, సాయిలు, పుట్టి సాయిలు, గంపల సాయిలు, భూమయ్య, షాహోద్దీన్, మారుతి, సురేష్ పాల్గొన్నారు.

సొంత ఖర్చుతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు


ప్లాంటును ప్రారంభిస్తున్న శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి


లింగంపేటలో కుట్టు మిషన్లు పంపిణీ.

ఎల్లారెడ్డిరూరల్: మానవ సేవయే మాధవ సేవ అని శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జంగమాయిపల్లి గ్రామంలో ఆయన సొంత ఖర్చుతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించారు. ప్రతి ఒక్కరు మినరల్ వాటర్ తాగడం వల్ల అనారోగ్యానికి గురి కాకుండా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రజిత, ఎంపీపీ మాధవి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ వెంకట్‌రాంరెడ్డి పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల పంపిణీ..

లింగంపేట: మండలంలోని సురాయిపల్లి గ్రామానికి చెందిన పలువురు మహిళలకు స్వయం ఉపాధి కోసం బుధవారం శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సురాయిపల్లిలో 22 ఏళ్లుగా మద్యం నిషేధించడం అభినందనీయం అన్నారు. సింగిల్‌విండో చైర్మన్ దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా గ్రామ దేవతల పండుగ



నస్రుల్లాబాద్: మండల కేంద్రంలో గ్రామ దేవతల పండుగలను ఘనంగా నిర్వహించారు. బుధవారం చెరువు కట్టపై గ్రామ దేవరలను తలుస్తూ గావు అంగరాలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి తీసుకొచ్చిన చలువ అంబలి, నైవేద్యాన్ని దేవతలకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరిగె సాయిలు, గ్రామానికి చెందిన ప్రముఖులు కంది మల్లేష్,లచ్చయ్య, రామాగౌడ్, మహేందర్ గౌడ్,లింగం,సాయిలు,శాంతయ్య, మల్లాగౌడ్,కుల సంఘాల సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రేపటి నుంచి ధ్యాన శిబిరం



కామారెడ్డి టౌన్: సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు పట్టణంలోని శిశు మందిర్ హై స్కూల్ ఆవరణలో ఉదయం 6 నుంచి 7గంటల వరకు ధ్యాన శిబిరం కొనసాగుతుందని ప్రతినిధులు భానుమతి, శ్రీరామ్‌లు తెలిపారు. ఇందుకు సంబంధించి బుధవారం వారు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొంటారని వెల్లడించారు.

ఆపదలో ఆపన్నహస్తం సీఎంఆర్‌ఎఫ్


చెక్కులు పంపిణీ చేస్తున్న స్పీకర్ పోచారం


రామారెడ్డిలో.. ఎమ్మెల్యే సురేందర్


మద్నూర్‌లో..

బాన్సువాడ రూరల్: అనారోగ్యానికి గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారి పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ ఆపన్నహస్తంగా నిలుస్తోందని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం బుడిమి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు చెక్కు లను సర్పంచ్ లక్ష్మీనాందేవ్‌తో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, రాజేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి: మండలంలోని రైతు వేదిక భవన్‌లో ఎమ్మెల్యే జాజాల సురేందర్ పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దశరత్ రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్రావు, తహసీల్దార్ ఆనంద్, రామారెడ్డి సర్పంచ్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు..

మద్నూర్: ఆడ పిల్లల తల్లిదండ్రులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో భరోసా ఇస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్సీ పటేల్ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో 26 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను తహసీల్దార్ అనిల్‌కుమార్, సర్పంచ్ సురేష్ అందజేశారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి


కామారెడ్డిలో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది


గాంధారి పాఠశాలలో..

కామారెడ్డి టౌన్: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ సయ్యద్ మహమూద్ అలీ సూచించారు. వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక శాంతి థియేటర్, బాంబే క్లాత్ హౌస్, ఎల్‌వీఆర్ షాపింగ్ మాల్‌లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. కౌన్సిలర్ కొయల్‌కర్ కన్నయ్య, అగ్నిమాపక సిబ్బంది సాయిలు, లక్ష్మణ్, బాలరాజు పాల్గొన్నారు.

గాంధారి: అగ్ని ప్రమాదాల నివారణపై స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సిబ్బంది అవగాహన కల్పించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సినజాగ్రత్తల గురించి వివరించారు.

మద్నూర్: అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఫైర్ ఆఫీసర్ వినోద్ తెలిపారు.

పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం



కామారెడ్డి అర్బన్: కామారెడ్డి సరస్వతి శిశు మందిర్ పాఠశాల అభివృద్ధికి తాడ్వాయి మండలం దేవాయిపల్లికి చెందిన శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి రూ.4 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం ఆయన శిశు మందిర్ క్షేత్ర సంఘటన కార్యదర్శి ఎల్.సుధాకర్‌రెడ్డి, ప్రాంత సంఘటన కార్యదర్శి పి.శ్రీనివాస్‌లకు చెక్‌ను అందజేశారు. శిశుమందిర్ కమిటీ ప్రతినిధులు రంజిత్‌మోహన్, శ్యాంసుందర్, మల్లేష్ యాదవ్, నాగభూషణం పాల్గొన్నారు.

గంప గోవర్ధన్ చిత్రపటానికి పాలాభిషేకం

మాచారెడ్డి : పాల్వంచను మండలంగా ఏర్పాటుకు కృషి చేసినందుకు స్థానికులు బుధవారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రాంరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల్‌చంద్రం, వైస్ ఎంపీపీ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



ఎల్లారెడ్డి: ముస్లింలకు పీసీసీ ఉపాధ్యక్షుడు మదన్ మోహన్‌రావు బుధవారం ఎల్లారెడ్డిలో ఇఫ్తార్ విందు ఇచ్చారు.

పిట్లం: కాంగ్రెస్ జుక్కల్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోట లక్ష్మీకాంతారావు పిట్లంలో మంగళవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.

నిజాంసాగర్: మండల కేంద్రంలోని మజీద్‌లో బుధవారం సాయంత్రం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి, గంగారెడ్డి, మనోహర్, రమేష్ గౌడ్, లక్ష్మినారాయణ, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

కార్యవర్గం

బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలి నియామకం


బక్కి సంధ్య

కామారెడ్డి టౌన్: భారతీయ జనతా పార్టీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామ ఉప సర్పంచ్ బక్కి సంధ్యను నియమించారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార నియామకపత్రాన్ని బుధవారం అందజేశారు.

యూపీఎఫ్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి రూరల్: యూయునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (యూపీఎఫ్) జిల్లా కార్యవర్గాన్ని చర్చిలో పాస్టర్ మాణిక్యం అధ్యక్షతన ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా జోసఫ్ కిషోర్, కోశాధికారిగా సట్ట శ్రీనివాస్, ఎల్లారెడ్డి నియోజకవర్గం జనరల్ సెక్రెటరీగా శ్రీనివాస్ చారి, జాయింట్ సెక్రెటరీగా సంజు సమెల్, సభ్యులుగా సీమన్, రాజదాసు, ఎ.ఎం.సింగ్, నతానియల్, జోసెఫ్, స్వామి దాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సంక్షిప్తం

రంజాన్ కానుక కిట్ల పంపిణీ

నిజాంసాగర్: మండలంలోని కొమలంచ, మల్లూర్ గ్రామాల్లో రంజాన్ కానుకను ముస్లింలకు బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు.

కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని టేక్రియాల్‌లో పలువురికి రంజాన్ తోఫా కిట్లను అందజేశారు. అదేవిధంగా మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బట్టలు పంపిణీ చేశారు.

భిక్కనూరు: జంగంపల్లి గ్రామంలో ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులను ముస్లింలకు సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింలు యాదవ్ పంపిణీ చేశారు.

తాడ్వాయి: మండలంలోని దేమికలాన్ గ్రామంలో ముస్లింలకు సర్పంచ్ పోరాజు దుస్తులను పంపిణీ చేశారు.

పిట్లం: హస్నాపూర్, కుర్తి, చిల్లర్గి గ్రామాలలో ముస్లింకు రంజాన్ తోఫా కిట్లను బీఆర్ఎస్ నాయకులు అందజేశారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

భిక్కనూరు: మండలంలోని తిప్పాపూర్ లక్ష్మి వెంకటేశ్వరాలయం అభివృద్ధికి హైదరాబాద్‌కు చెందిన ఉపాధ్యాయురాలు నేరెళ్ల సూర్యకుమారి రూ. 11 వేలు విరాళాన్ని అందించారు.

బోరు మోటార్ ధ్వంసం

నిజాంసాగర్: నీటి కోసం గొడవపడి మండలంలోని హసన్‌పల్లి గ్రామంలో బోరుమోటార్‌ను ధ్వంసం చేశారు. గ్రామానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి భర్త కోపంతో వాటిని ధ్వంసం చేశారని గ్రామస్తులు ఆరోపించారు.

రూ. 272 తగ్గకుండా కూలి దక్కాలి

నస్రుల్లాబాద్(బీర్కూర్): ఉపాధి కూలీలకు రోజుకు రూ.272 తగ్గకుండా పని చేయించాలని ఎంపీడీవో భాను ప్రకాష్ సిబ్బందికి సూచించారు. బీర్కూర్ మండలంలోని దామరంచ గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

మాచారెడ్డి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు మిన్కూరి రాంరెడ్డి సూచించారు. మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు.

లింగంపేట: మండలంలోని లింగంపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ బండి రాజయ్య, ఉప సర్పంచ్ రవి ప్రారంభించారు.

అగ్నిప్రమాద బాధితులకు చేయూత

భిక్కనూరు: మండలంలోని మల్లుపల్లి తండాలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన లంబాడి భాస్కర్ కుటుంబానికి షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా నిత్యావసర వస్తువులు, వంట సామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు స్వామి, సురేష్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కామారెడ్డి అర్బన్: శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక నిజాంసాగర్ చౌరస్తాలో ప్రయాణికుల సౌకర్యార్థం కామారెడ్డి ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి చలివేంద్రాన్ని ప్రారంభించారు.

ఈతకు వెళ్లకుండా జాగ్రత్త తీసుకోవాలి

గాంధారి: వేసవి సెలవుల్లో పిల్లలు ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సుధాకర్ సూచించారు. కొందరు పిల్లలు చెప్పకుండా వెళ్లే అవకాశం ఉందని వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కామారెడ్డి & ఎల్లారెడ్డి
96034 62494
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం. మధుసూధన్ (ACO) : 9951027699
ఎల్లారెడ్డి: డి.యస్.ఎన్. గౌడ్ : 9573130288
కామారెడ్డి : బి. రాజు : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899